# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 04-03-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-03-04 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-03-05 | 2022-03-06 | 2022-03-07 | 2022-03-08 | 2022-03-09 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 5.0 | 5.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 34.2 | 32.4 | 30.2 | 32.1 | 33.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.6 | 17.2 | 16.8 | 17.0 | 17.1 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 69 | 72 | 78 | 80 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 55 | 60 | 62 | 64 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 4.0 | 3.0 | 3.0 | 4.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 60 | 60 | 70 | 110 | 110 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 8 | 7 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి వర్ష సూచన ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 16-18 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉన్నందున కళ్లాల పై వున్న ధాన్యాన్ని ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు పంట పక్వ దశ గమనించి 70-80 శాతం మొక్కల ఆకులు, కొమ్మలు పసుపు వర్ణంగా మారి కాయ డొల్ల లోపలి బాగం నలుపుగా మారినపుడు కోయాలి. • విత్తనం కొరకు వాడు కాయలను మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. కాయలను నిల్వ చేసేందుకు గాను మలాథయాన్ 5-10 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపిన ద్రావణంలో గోనె సంచులను అరగంట ముంచి భాగుగా ఎండబెట్టి ఆ తరువాత ఈ గోనె సంచులలో నిల్వ చేసుకోవలెను. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో నీలి పెంకు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత ఆశించేందుకు అనుకూలం. నివారణకు మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ. (లేదా) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనుకూలం. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. పురుగు ఉధృతిని బట్టి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొ.న కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | ప్రస్తుత వాతావరణం మామిడిలో తామర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 గ్రా. (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో ఆకు ముడత ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా/ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరపలో పైముడుత మరియు క్రింది ముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |